
# అత్త సు...

దేవు హరిసర్వోత్తమరావు





తలుపు నెట్టింది. చంకను బిందె పెట్టుకుని లోపలి కడుగు పెట్టింది తను. పిన్ని వాకిలిచిమ్ముతోంది. "ఏమే యింకా నీళ్ళు పూర్తిగాలా ? యింకా యెప్పుడిటే ? గంటకో బిందె తెస్తున్నావ్ ?"

"అదికాదు పిన్నీ ! పంపుదగ్గర యివాళ ఒకటే జనం. ఒక్కళ్ళూ పట్టనిస్తేనా ? వంతొచ్చేప్పటి కాలస్యం అయింది" అన్నది తను నడచిపోతూ.

"సరే. యిక పొయ్యి రాజెయ్యి" అంది పిన్ని.

లోపలకెళ్ళి బిందెదించి గబగబా కట్టె పుల్లలు తీసుకువచ్చింది. నాలుగు పుల్లలు పొయ్యిలోనెట్టి కిరసనాయిలుపోసి వెలిగించింది తను. పొయ్యి రాజుతూంటే వూదుతూ కూచుంది. పొయ్యి మీద ఎసరెక్కించింది. గబగబా మండుతున్న పొయ్యికి ఎసరు బాగా కాగింది. బియ్యం పోసింది తను. కూచోబోతుంటే ముందు వరండాలోంచి బూట్ల అడుగుల చప్పుడు వినిపించింది.

తలయెత్తి చూచింది కిటికీలోనుండి తనూ. చిన్న చేతి సంచితో ఒక యువకుడు ప్రవేశిస్తున్నాడూ. తనని అతనూ చూశాడు. సంచి అక్కడపెట్టి 'అత్తయ్యా ! అత్తయ్యా !' అంటూ వంటింటి లోకే వచ్చేస్తున్నాడు.

తను సిగ్గుపడిపోయింది. 'పిన్నికి మేనల్లుడవుతాడు గావును'' అని అనుకుంది తను. అక్కడుండ కూడ దిక. అతను హాలులోనుండి చిన్న గదిలోకి వెళ్ళాడు. అక్కడతే దత్తయ్య. దొడ్లోకి గబగబా తన పాదాలు సాగిపోయినవి. వెనుదిరిగి చూస్తూ పిడకలగూడు దగ్గర కట్టెపుల్లలు సర్దుతూ, చిన్నవి దన్న పుల్లలు ఏరుతున్నట్లు నటించింది.

సంతోషభారంతో ఆమె గ్లాసక్కడ పెట్టబోయింది. అతను చెయ్యిజాపాడు. నెమ్మదిగా తన చెయ్యీ సాగిపోయింది. అతని వ్రేళ్లు తన వ్రేళ్ళని స్పర్శించటంతో, విద్యుల్లతవలె, తలి రాకు జొంపం మాదిరిగా కంపించి విలవిలపోయింది. ఆమెకు చిరునవ్వు వచ్చిందాసమయంలో. కాని సిగ్గుతో చచ్చిపోయింది.

ఆమె హృదయంలో ఎక్కడో మారుమూల మూసివేయబడిన కవాటాలు ఒక్కసారిగా తెరుచుకున్నాయి.

# అతను

"అత్తయ్యా! అత్తయ్యా!" అనే పిలుపు వంటింటిలోనుండి దొడ్లోకూడా వస్తోంది. అంటే అతను యిక్కడిక్కూడా అనుసరించి వస్తున్నాడు. తలెత్తింది-తను.

అంత పొడగరికాదు. సామాన్యం ఎత్తు. అందమైన నాసిక. ఎర్రనయిన వికసించిన ముఖం. ప్రయాణపు బడలిక అతని ముఖంమీద కనుపించింది చిరుచెమటల రూపంలో. ముకుళించుకుపోయింది తను. చూపులు కిందికి దించేసుకుంది.

నెమ్మదిగా అతని అడుగు వెనక్కు తిరిగింది. కాని ఆ తిరుగుడులో తిరిగి వెళ్ళాలనిలేనట్టుగా ఏదో పట్టి ఆపినట్టుగా వుందా కదలిక. అంటే తన్నే చూస్తున్నాడు. ఆ బూట్లు తడబడుతూ ఒకదానికొకటి గుద్దుకుంటున్నాయి. ముందుకు సాగుదామని ఒకటి, సాగలేక మరొకటి కలిసి కదలినాయి. తొట్రుపడిందతని నడక. ఒక ప్రక్కకు తిరిగి కదలిపోయినాయి ఆ రెండు బూట్లు. అలా కదులుతుంటే వెనక్కి తిరిగి చూస్తున్నాడా తనని అనిపించింది. ఆపదధ్వని దూరమయిన ఒక క్షణంవరకు తను తలెత్తలేకపోయింది.

ప్రపంచంలో తానొక దుర్బల, నిస్సహాయ జీవి. తండ్రి చిన్నతనంలో తన రెండేళ్ళప్పుడే పోయాడు. తానొక అనాధ అయింది. తల్లి కష్టపడి పుట్టింటివారికి, అత్తింటివారికి భారం కాకుండా రెక్కల కష్టంజేసి పోషించింది. అమ్మ శ్రమ జీవి!—అమ్మ విషయం జ్ఞాపకానికొస్తే హృదయం తొలిచేస్తుంది తనకు. ఒంటరిగ యీ ప్రపంచంలో వదలివేసి ఆరు నెల్లయింది. చనిపోతూ చివరికి నారాయణమ్మ పిన్ని చేతిలో వదలిపెట్టింది అమ్మ. జీవితాంతం నారాయణమ్మను నమ్ముకుని ఆమెకు తన భారాన్ని వప్పగించింది అని అనుకుంటూ కట్టెపుల్లలు తీసుకెళ్ళి పొయ్యిలో వేసింది. పొయ్యి చిటచిటా మండింది. కూరలు కిందికి ఒలిచి, కత్తిపీట ముందేసు క్కూచుంది. వంకాయల్ని తరగటం మొదలు పెట్టింది.

కాని పిన్నికి ముఖ్యంగా అవివాహిత గా బట్టే పెద్ద భారంతో కూడిన కంటకమయిపోయింది తను. మొదట్లో తల్లిపోయిన అనాధనని ఆదరించింది. కాని రోజులు గడచినకొద్దీ ఆమెలో భారంతోబాటూ భయం ఆవేశించింది. బాధించ మొదలు పెట్టింది. యింటెడు చాకిరీచేసి అలసిపోయిన తనకు రాత్రి పన్నెండయినా విశ్రాంతి దొరక్కుండా పోయేది. తెల్లవారితే మళ్ళీ రోజు మొదలు! యింటిపనులన్నీ చేయటంలో బాధ లేదు. అన్నీ చేస్తుంది. కాని ప్రతిఫలంగా ఆమె ప్రేమ కటాక్షవీక్షణం మాత్రం కావాలి! కాని నారాయణమ్మనిర్దయ తనయందుజాలిచూపటం లేదు. పిన్ని మంచిదే. కాని మారిపోయింది! లేకపోతే తనే ఆమె కూతురైతే యింతింత పనులు చేయనిస్తుందా? యింటికొచ్చిన కూతురికేనాడూ ఒక్క పనీ చెప్పకుండా అన్నీ తనే చేసుకునే దంతక్రు ముందు. కాని యిప్పుడు తను వచ్చింతర్వాత అన్ని బాధ్యతలు తన నెత్తిమీద పెట్టింది.' వుల్లిపాయలు తరుగుతుంటే, మనసులో మంట రగులుతుంటే కళ్ళలోనుండి నీళ్ళు కారినాయి. కళ్ళు తుడుచుకుందామనుకుంటే, కళ్ళు మరింత మండిపోయినాయి.

వచ్చిన అక్కయ్యల పిల్లలు, పాలేళ్ళకు మొదలు బావలవరకూ అందరికీ అన్నీ నవరించాలి. ఎవరికేది కావాలంటే అది చేసి పెట్టాలి. "పిల్లలేడుస్తున్నారు. కొంచెం యివాళ పాలకోవా చేసిమ్మం" టుంది—పెద్దక్కయ్య చంద్రావతి. యిక, ఆ పిల్లలు యిల్లంతా ఆగడంచేసి అన్ని వస్తువుల్నీ అటు యిటూ సర్ది పాడు చేస్తుంటారు. మళ్ళీ అవన్నీ సర్దాలి తను. అప్పుడప్పుడు చేయలేక మనసులో బాధ కలుగుతుంది. అప్పుడనుకుంటుంది తను. "అమ్మా! యీ లోకంలో యీలా నన్నొంటిగా చేయకపోతే నన్ను కూడా నీవెంట తీసుకుపోలేక పోయావా!" అని. యీ విధంగా తనలో తాను ఏడ్చి వూరుకుంటుంది.

కాని రంగబాబాయి చాలా మంచివాడు. తనకు పెళ్లికాకపోవటం మరింత భారమయిపోయింది—అందుకే బాబాయి అప్పుడప్పుడు దిగులు పడుతుంటాడు. తానిలా భారమయినందుకు కాదుగానీ, తల్లిలేనిదై నా అన్నవాళ్ళులేని అనాధనని ఆయనకి కరుణ! తాను జీవితాంతం ఆయన ప్రేమకు కృతజ్ఞురాలు! ప్రపంచంలో అన్నిటికన్నామించిన ఆత్మశాంతిని, మహదానందాన్ని నిస్సంశయంగా సంతృప్తిని ప్రసాదిస్తుంది ప్రేమ! అని యింకా యేమేమో ఆలోచించింది తను. కూరలు తరగటం పూర్తి అయింది. వంకాయ ముక్కలు నీళ్లల్లో అటు యిటూ కదిపి నీళ్ళల్లో చేతికయిన ఉల్లిపాయకారం ఘాటుని వదలించుకుంది. కత్తిపీట కసని గుడ్డతో తుడిచివేసింది.

ముందు గదిలో పెద్దగా మాటలు వినిపిస్తూంటే వంటింటి గది కిటికీలోనుండి చూసింది. యిద్దరు పెద్దవాళ్ళు కూచుని వున్నారు. పిన్ని అక్కడేవుంది. అందులో ఒకాయన్ని తానెప్పుడో చూసింది. ఒకసారి, అమ్మ బతికివుండగా యింటికి వచ్చాడాయన. ఆయన బుర్రమీసాలు, జరీకండువా, సిల్కు లాల్చీ, గ్లాస్కో పంచె, - వుంగరాల జుత్తు అదే! ఆయనెవరూ?....అమ్మేదో చెప్పిందే? ఆ... ఆయన లక్ష్మయ్య మామయ్య!

వాళ్ళమాట లర్థం గాలేదు తనకు. ఇంతలో యిందాక తను చూసిన ఆ అబ్బాయి కూడా అక్కడకు వచ్చాడు బయటనుంచి. అతనివెంట యింకో కుర్రాడు కూడా ఉన్నా డీసారి! అతన్నిదివరలో చూచింది తను. ఎక్కడ? మొన్న చెరువు గట్టున బట్టలుతుకుతుంటే స్నానం చేయటానికి వచ్చాడు. సుశీల చెప్పింది. "రాజారావుగారి అబ్బాయి రామారావు బి. ఏ. పట్నంలో చదివాడు." అయితే రామారావు యితని స్నేహితుడన్న మాట!

ఇంతలో ఎసరు పొంగి పొయ్యిలోపడి సుయ్యిమంది. అన్నం పొంగుతుంది! గబగబా మూతతీసి కలిపింది. నాలుగు మెతుకులు గంటెతో ఎత్తి నొక్కిచూచింది. వెంటనే మసిగుడ్డ తీసుకుంది తను. నెమ్మదిగా అన్నందించి, పొయ్యిమీద తపాళ వేసింది. గట్టుమీదపెట్టి అన్నంవార్చింది. వార్పు పడిపోకుండా చిన్న తాచిప్ప మూత అడ్డం పెట్టింది. తపాళలో నూనె వేసింది. తాలింపు గింజలు వేసింది. కొంచెంవేగిం తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసింది. అటు యిటు కదిపింది. వంకాయ ముక్కల్నివేసి మూత పెట్టింది తను.

పిన్ని లోపలికొచ్చి "ఒసేవ్ అమ్మాయీ! చుట్టాలొచ్చారు. యింకో నాలుగు డబ్బాలు పొయ్యిమీద పెట్టు. పులిహోర చేద్దాం" అంది. "అలాగే పిన్నీ" అంది తను.

బియ్యంకోసం గదిలోకి వచ్చింది. మంచం పక్కన బియ్యపు బస్తా వుంది. అక్కడ కిటికీ దగ్గరనుంచుని తల దువ్వుకుంటున్నాడతను! మళ్ళీ పిన్ని వెళ్ళిపోయింది. వాళ్ళు మాటలాడుకుంటుంటే. అసలెందుకు వచ్చారో? అతనెవరు? యీ వివరాలన్నీ అర్థం కాలేదు తనకి. యిప్పుడిక్కడ ముస్తాబై కురులు సవరించుకుంటున్నాడు!

నిగనిగలాడుతున్నా యతని కురులు. బూటు వేసుకునే వున్నాడు. బాబాయి యింట్లోకి వచ్చేటప్పుడు బయటే చెప్పులు వదలి లోపలికి వస్తాడు. కాని యితను బూట్లు యింట్లో కూడా వేసుకున్నాడు! చదువుకున్న వాళ్ళు గదూ!

ఇంతలో 'ప్రసాద్!' అన్న పిలుపు వినిపించింది. దువ్వెనక్కడపెట్టి 'వస్తున్నా' అంటూ సమాధానం యిచ్చి వెనక్కు తిరిగాడు. అడుగు విసురుగా పడింది. ఆగిపోయింది ఆ బూటు సందేహంతో తన్ను

దీర్ఘంగా పరిశీలించుతోందనుకుంది. తత్తరలో పాదం కదలక నిలబడిపోయింది తను.

గొంతు సవరించుకుంటూ, 'కొంచెం మంచి నీళ్ళిస్తారా ?' అని అడిగాడతను. నిజంగా గొంతెండిపోయిందనిపించింది తనకు.

తల వంగిపోయి పరుగునపోయి వంటింటిలో పడింది తను. గుండె దడదడలాడింది. అతన్ని సరిగా కూడా చూడలేకపోయింది తను. అతన్ని చూస్తే ఎందుకంత భయం తనకు ? సిగ్గు ! సిగ్గా ? ఛా ! దేనికి ? అతను అందంగా ఉన్నాడు ! వుంటే ? బియ్యానికి వెళ్ళిందిగాని అతనక్కడున్నాడని ముందుగాచూస్తే అడుగుపడేదేగాదు అని ఆలోచనల్లో మునిగిపోయింది తను. 'అతను మంచినీళ్ళడిగాడు కదూ !' అంటూ గ్లాసు తీసుకుని ముంచింది బిందెలో. ఇక తీసుకువెళ్ళివ్వాలి ! అడుగాగిపోయింది. మనస్సెందుకో ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయిపోతోంది.

నెమ్మదిగా అడుగులు ముందుకు సాగివాయి. అడుగు ముందుకుపడుతుంటే హృదయం తల్లడిల్లుతోంది. సంతోష భారంతో గ్లాసక్కడ పెట్టబోయింది. అతను చెయ్యి జాపాడు. నెమ్మదిగా తన చెయ్యీ సాగిపోయింది. అతని వ్రేళ్ళుతన వ్రేళ్ళని స్పర్శించటంతోవిద్యుల్లతవలె,తలిరాకుజొంపం మాదిరిగా కంపించి వెలవెలపోయింది. నీళ్ళు క్రిందికి త్రుళ్ళి అతని బూటుమీద తన పాదాలమీదపడింది. ఒక ప్రక్కగా మంచాని కానుకుని ముడుచుకుపోయింది తను. చూపులు నేలమీద అతని పాదాలచెంత నిలచిపోయినాయి. అవి అటు యిటు అక్కడే కదలినాయి. గడగడమంటూ త్రాగిన శబ్దం చెవుల్లో మారుమ్రోగింది తనకు. చిరునవ్వు వచ్చిం దాసమయంలో. కాని సిగ్గుతో చచ్చిపోయింది ! ఒకడుగు ముందుకు వేసిం దాబూటు ! తన గుండె దడదడలాడింది. మళ్ళీ నెమ్మదిగా తప్పుకుని దగ్గరగా వెళ్ళిపోయిందా పాదం శబ్దం ఎక్కువ చేయకుండా. ఆ ధ్వని తన హృదయంలో ఎక్కడో మారుమూల మూసి వేయబడి యింతవరకు తెరువబడనటువంటి కవాటాలను ఒక్క త్రోపుతోసినాయి ! ఆ కవాటాలు విరిగిపోయినా యనిపించింది !

ఆ ధ్వని విని తన పాదాలు కూడా అటు సాగిపోతుంటే వాటిని బలవంతంమీద ఆపి ఆశ్చర్యంగా వెళ్ళి పోతున్న అతని వంక చూసింది తను. అతను వెళ్తూ వెనక్కు చూశాడు. తను చూసిందతని చూపులో. కాని చూపులు కిందికి దిగిపోయినాయి తనకు. చూడలేకపోయింది !

వాళ్ళంతా వెళ్ళిపోయారు చకచకా. ఇంతలో నారాయణమ్మ పిన్ని ఆలోచనతో వెళ్తున్న వారి వంక చూస్తున్న తన వంక వింతగా చూసింది ! గబగబా గదిలోకి వెళ్ళి బియ్యంతీసి పోసుకుంది చాటలో తను. వంటింటిలోకి వెళ్ళిపోయింది. గబగబా మూతతీసి కూర కలిపింది. నెమ్మదిగా గుడ్డతో తీసి కుదిపింది. మళ్ళీ పొయ్యి బెట్టింది కూర. బియ్యం ఏరటం మొదలు బెట్టింది. పిన్ని లోపలికి వచ్చింది. గ్లాసుతో మంచినీళ్ళు ముంచుకుంది.

“వచ్చిన వాళ్ళు నీకు తెలుసుటే ?” అని అడిగింది.

“తెలీదు. ఎవరు ?”

“నీకు తెలియదుటే లక్ష్మయ్య మామయ్య ! ఆ వచ్చినబ్బాయి వాళ్ళబ్బాయి ప్రసాద్. అయితే ప్రసాద్‌ని నువ్వెప్పుడూ చూడలేదనుకుంటాను. బి. ఏ. చదివాడు పట్నంలో. రాజారావుగారి అబ్బాయి రామం యిద్దరూ కలిసి చదువుకున్నారు. మన పురుషోత్తంగారి అమ్మాయి హేమను చూట్టాని కెళ్ళారు వాళ్ళిప్పుడు” అని గ్లాసక్కడ తపీమనిపెట్టి వెళ్ళిపోయింది.

“అదృష్టవంతురాలు !” అంది తను తలవంచుకుని. ఆ మాటలో కొద్దిగా రుద్ధత వినిపించింది. మనస్సెందుకో 'అతను హేమను చూట్టానికి వెళ్ళాడు' అని విన్న దగ్గరనుండి కృంగిపోయింది. తన కటువంటి శుభ ఘడియ ఎపుడో ? తన జీవితానికి ఎటువంటి విధి యింకా వ్రాసి పెట్టి వుందో ? తనకా అటువంటివాడు లభించేది ? అతను చదువుకున్నవాడు. విజ్ఞానంతో, వైభవంతో వెలుగుతున్నాడు. అందం ఉంది. అటువంటతనికి తనా....? హృదయం మరింత క్షోభించిపోయింది తనకి.

ఇంటి పని ముఖ్యంగా వంట యింది! యీలోగా హృదయంలో మరింత భారం పేరుకుంది. వెళ్ళిన పెళ్ళివారు ఒంటి గంటయింతర్వాత వచ్చారు. ముఖాలన్నీ ఎండకి వాడిపోయి ఉన్నాయి. వచ్చిన పెద్ద మనుష్యుల్ని ముందు భోజనానికి లేపింది పిన్ని. ఇక వడ్డించాలి వాళ్ళందరికీ. అతనిముందు వడ్డించటానికి తనకి చచ్చినంత పని ! 'మరి తప్పదు' అని అనుకుందప్పుడు.

అలానే అన్నీ అమర్చటం పూర్తయింది. భోంచేయటానికి కూచున్నారు. గుమ్మంలో నుంచుంది తను. పిన్ని అంది. “నే నొడ్డిస్తానులే మరచిపోయాను. అప్పడాలూ వేయించు కాస్త !”

“వేయించాను పిన్నీ !” అంది తను వంటింటిలోనుండే.

ఒక్కొక్కటే వడ్డించింది పిన్ని. వడ్డిస్తూ అడిగింది. “అన్నయ్యా ! పిల్లెలా వుంది ?” ఆ ప్రశ్న విన్నప్పుడు అతని నోటివెంటనుండి ఎటువంటి పలుకు వస్తుందా అని ఆలోచనతో తన హృదయం మరింత ఆరాట పడింది. “అతనికి నచ్చిందేమో !”

ఆయనన్నాడు. “మీ అల్లుణ్ణి నువ్వే అడగాలి. వాడు మాకేం చెప్పేట్టులేడు !”

“పోనీ, ఆ రామంతో ఏమయినా చెప్పాడేమో!” అని అంది పిన్ని.

“రామమా ? వాడొక వింత వ్యక్తి ! అంత వరకువున్న వాడుండి పెళ్ళి వాళ్ళింటి దగ్గరకెళ్ళే సరికి అమాంతంగా యేదో పనుందని చెప్పి వెళ్ళిపోయాడు. సాయంత్రం కలుసుకుంటానన్నాడు. ఏరా చెప్పవేరా ?” అన్నాడాయన కొడుకు వైపు తిరిగి.

భోజనాలయిపోయిం తరువాత పిన్ని, అతను. ఎవరోపెద్దాయన అందరు చిన్న గదిలో కూచున్నారు. పిన్ని, ఆ పెళ్ళి పెద్ద ఎన్నో ప్రయత్నాలు చేశారు. “అసలు పిల్ల నచ్చిందా ?” అని అడిగితే మాట్లాడలేదతను. తనప్పుడు వంటింటి కిటికీలోనుండి అన్నీ వింది. చివరికి “తర్వాత ఆలోచించి చెబుతా” నన్నాడు. పెళ్ళివారికి అట్లాగే కబురు చేయించారు. “వెళ్ళింతర్వాత ఉత్తరం వ్రాస్తామని !” అది సారాంశం !

దొడ్లోనుంచి తిరిగి చిన్న గది కెదురుగావున్న గుమ్మంలో నిలబడింది తను. అత నెదురుగా కనుపిస్తున్నాడు. తాను కనుపించదు. కాని చూశాడతను. మధ్య మధ్య ఆతృతగా తన వంకే చూస్తున్నాడతను. అతను చూస్తుంటే అలా నిలబడాలి. కాని తన పాదం ఒక్కడుగు ముందుకు వేసింది అతని వంక చూపుతోనే. కాని అడుగాగిపోయింది. అతని చూపులో రెప్పపాటుమాత్రం చూడగల్గింది తను. గుండె దడదడలాడింది. అతనేమనుకుంటున్నాడో ? “నే నందంగా వున్నానా ?” గబగబా పరువెత్తి అద్దంలో చూసుకుంది తన మొహం ! ఆ సమయంలో ఎంతో అందంగా వుందనిపించింది.

ఇంతలో పిన్ని వచ్చి “ఆకులకు సున్నం రాయమ్మాయి !” అన్నది. గబగబా ఆ కులకుసున్నం జాగ్రత్తగా రాసి చిలకలుతీసి చెక్కపొడుంకొట్టి సిద్ధం చేసింది. ఆలా అతనికి ఆకులు సిద్ధం చేస్తుంటే ఏదో మహదానందం అనుభవించింది తను.

తను చుట్టిన చిలకలు పిన్ని వాళ్ళందరికీ యిచ్చింది. అతను ఓ కంట తన వంక చూచి నవ్వుకుంటూ నోట్లో వేసుకున్నాడు.

లక్ష్మయ్య మామయ్య పిన్నిని చూసి, “ఆ అమ్మాయెవరు ?” అని అడిగాడు లోపలున్న తనను చూపించి. తబ్బిబ్బయింది తను. ముడుచుకుపోయింది. ఆయనడిగిన ప్రశ్నతీరులో,చూచినతీరులో భావాన్ని గమనించింది తను. అక్కడుండలేకపోయింది. కాని మనస్సు సంబాళించుకుంది తను. లేకపోతే “పెద్దవాళ్ళు ముందిలా వెళ్ళిపోతే అవిధేయతనుకుంటారు” అని అనుకుని ఆగిపోయింది. పిన్ని అన్ని సంగతులూ చెప్పింది.

చివరికీ ముక్కలంది. “దానికి ఏదన్నా సంబంధం చూసి, పుణ్యం కట్టుకుందూ. జన్మాంతం నీకు ఋణపడి వుంటుంది.”

పిన్ని అలా అంటుంటే తానేడ్చేసింది. పిన్నిదింత మంచి మనసని. తనను గురించి ఆయ

---

“జహాంగీర్ గుణాలలో కెల్ల ప్రధానమైనది ఏమిటో చెప్పరా, గోపీ” అనడిగారు మొఘల్ సామ్రాజ్యంగురించి పాఠం చెబుతున్న మాస్టారు.

అంతవరకు వెనుక బెంచీ మీద పడి నిద్రపోతున్న గోపీ ఉలికిపడి “జహాంగీర్ చాలా తియ్యగా ఉంటుంది సార్” అన్నాడు.

—జక్కంపూడి కృష్ణమూర్తి
(వేపంగి పాలెం)

నకుచెప్పి మార్గం చూపించమని అడుగుతుంటే, కన్నీరు బయటకు వెళ్ళ గ్రక్కలేకపోయింది తను.

"ఇందాకటినుండీ ఎవరో పొరిగింటి అమ్మాయి అనుకుంటున్నాను. లక్ష్మీనర్సమ్మ కూతురా ?" అని ఊరుకుని కొంచెం ఆగి, "ఇదిగో అమ్మాయి విశాలాక్షీ ! యిలారావమ్మా !" అన్నాడాయన. సంకోచంతో కంట కన్నీళ్ళెక్కడ కనుపిస్తాయో అని అడుగుపడలేకపోయింది తనకు. "పెళ్ళంటే అలా సిగ్గుపడిపోతావేమే" అన్నాడు దగ్గరగావచ్చి. అనుకుంది తను ఆయన పాదాలవంక చూస్తూ. "తనేం నిలబడుతుందాయన శల్యపరీక్ష ముందు? అందం, కేవలం గుణాలతోనే పనిగాదు" అని విశ్వయించుకుందాయన తీవిని చూసి.

అతను చిన్న గదిలోనుండి మడత కుర్చీలో నుంచి ఒక ప్రక్కకు తిరిగి తన్ను గురించిన మాటలన్నీ విన్నాడు. ఒకసారి తన కళ్ళల్లోకి చూశాడు దీనంగా. కనుకప్పులు కిందికి దిగిపోయినాయి ఆ ప్రేమాభిమానానికి !

పిన్ని భోజనానికి పిలిచింది తనని. భోంచేసింది. పప్పు రుబ్బింది. గారెలు చేసింది తను. పిన్ని వాళ్ళం దర్కీ పెట్టింది. పాలేరు రంగడిచేత కాఫీపొడుం, పంచదార తెప్పించింది. కాఫీ కాచింది తను. మధ్య అతను గారెలు తింటూ గొంతు కడ్డంపడి "మంచి నీళ్ళు, మంచినీళ్ళు" అంటూ అరిచాడు తన్ను చూసి నవ్వుకుంది తను. గబగబా మంచినీళ్ళు ముంచి అతని దగ్గర పెట్టింది. మంచినీళ్ళు త్రాగి పొలమారి నెత్తిమీద చిన్నగా గుద్దుకుని తమాయించుకుంటూ, తన వంక చూస్తుంటే తను నవ్వకుండా వుండలేకపోయింది. అతనూ చిన్నగా నవ్వాడు.

అతను నవ్వుతుంటే తన స్థితిని గుర్తించు కుంది. 'తానొక అబల ! అనాథ ! తన సామాజిక పరిస్థితి అతనికి అనుకూలంకాదు. అతను చదువు కున్నాడు బి. యే. తనో ఐదవ తరగతి చదివింది. నిస్సహాయురాలై పరుల పంచన బ్రతుకుంది. ప్రపంచంలో నా అన్నవాళ్ళు లేని దీనురాలు....నన్ను ఎలా అతడు....? .....ఆలోచించుకుంటూ నెమ్మదిగా లోపలికెళ్ళిపోయింది.

ఆ సాయంత్రం యెక్కడికో వెళ్ళాడతను. పదకొండయిపోయింది. యింట్లో దీపాలు వెలుగుతున్నాయి. పిన్ని రోజూ ఏడింటికే నిద్రపోతుంది. అప్పుడు మంచి నిద్రలోవుంది. లక్ష్మయ్య మామయ్య భోంచేసి సుబ్బనాయుడిగారితో కబుర్లకి రచ్చబండ దగ్గరకెళ్ళారు. తనకే నిద్ర వస్తోంది. అతనింకా రాలేదు. అతని కోసమే కూచుంది తను !

బూట్ల శబ్దమయ్యింది. లేచిమంచుంది తను. చిన్న గదిలోకి వెళ్ళింది. 'పిన్నీ ! పిన్నీ ! వచ్చారు' అంది లేపుతూ పేరు చెప్పలేక పోయింది తను. "ఎవరే ?" అని మూల్గుతూ, మళ్ళీ జ్ఞాపకం తెచ్చుకుని, "నువ్వు పెడుదూ అన్నం" అంది కళ్ళు తెరవకుండానే. 'తనా ?' హృదయం సంకోచంతో గుంజుకుపోయింది. మనసుని నిశ్చలం చేసుకోటానికి ప్రయత్నించింది తను.

నెమ్మదిగా నీళ్ళచెంబు అక్కడ పెట్టింది, కొద్దిగ క్రింద మోత చేస్తూ. అతను బట్టలు మార్చుకుంటూ చూశాడు. చెంబు తీసుకుని మౌనంగా బయటికి వెళ్ళాడు. చాల సేపటికిగాని లోపలికి రాలేదు. ఈసారి అతని నడకలో వుచ్ఛ్వాస నిశ్వాసల్లో మార్పు కనుపించింది తనకి. బరువుగ నిట్టూర్పు సెగలు బయటకు వస్తున్నాయి. మనస్సంతా వికలమయిపోయింది తనకు.

'తుండు !' అన్నాడు. గబగబా గదిలో చూసింది. లేదు. తొలుగుమీదలేదు. జ్ఞాపకానికి వచ్చింది. సాయంత్రం దొడ్లో ఆరేసింది. వంటింటి తలుపు తీసి దొడ్లోకి వెళ్లింది. చీకటిగా ఉంది. త్రాడు మీదనుంచి తుండు తీసింది. వెనక్కు తిరగింది. అతను ! దగ్గరగా నిలబడి వున్నా డెదురుగా ! ఆ చీకటిలో చుట్టూ ఎవరూలేరు. గుండె ఆగిపోయింది తనకు. చిగురుటాకు మాదిరి కంపించిపోయింది.

చెయి చాచి తన చేతిని పట్టుకున్నాడు. తానిక ప్రపంచంలో లేదనిపించింది. నెమ్మదిగా దగ్గరగా వచ్చాడు. అన్నాడు మంద్రంగా. "నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. నీ కిష్టమేనా ?"

తలయెత్తి అతని కళ్ళల్లో చూసింది తను ఆశ్చర్యంగా. "ఏమిటిది ?" అని అడగబోతున్న ప్రశ్న నోటిలోనే వుండిపోయింది. విద్యుద్వేగంతో అతని చేతినుండి తన చేతిని లాక్కుని, తుండక్కడ పడేసి వంటింటిలోకి పరుగెత్తిపోయింది తను.

తర్వాతారు నెల్లకు ఆయనకూ, తనకు పెళ్ళయింది. ముత్తయిదువులు గదిలో నెట్టి తలుపు వేశారు. ఎదురుగా పూలపాన్పు ! ప్రక్కన చిన్న టేబుల్‌మీద పాలు, పళ్ళు, ఫలహారపుసామాను ఉన్నాయి. గది అంతా నిశ్శబ్దంగా ఉంది. హృదయం వివశమయిపోయింది. సాంసారిక జీవితంలో అడుగు పెడుతోంది తను. అమ్మ జ్ఞాపకాని కొచ్చింది ! మనసులో నమస్కరించింది. ఎదుట సాక్షాత్కరించి ఆశీర్వదించి పూలు చల్లినట్లయింది. కళ్ళు తెరచింది.

దగ్గరగా తీసుకుంటే కరిగిపోయింది తను. హృదయంలో కలిసిపోయింది తను. నెమ్మదిగా చెవులో అన్నారు. "విశాలా ! నిన్నే ఎందుకుకోరి, యింట్లోపోరి పెళ్ళి చేసుకున్నానో తెలుసా?" మాట్లాడలేదు తను. "ఏం ?" అని అర్థంకానట్లు చూచిం దాయనకంట్లో తను.

చెప్పుకొచ్చారు. "ఆ సాయంత్రం నేను ఇంట్లో నుండి బయటికి వెళ్ళాను. జ్ఞాపకవ దా ? మా రామం యింటికి వెళ్ళాను. అక్కడొక దృశ్యాన్నిచూసి స్తంభించిపోయాను" అని ఆగారు.

"ఏమిటది ?" అంది తను ఆశ్చర్యంగా.

"వరండా గది తలుపులు తోసి లోపలి కెళ్ళాను. లోపలిలానే ఒకరి ఒడిలో ఒకరున్నారు. మా రామం, ఆమె !"

"ఆమె ? ఎవరండి ? అతని భార్యా ?"

"కాదు. అతని కింకా పెళ్ళికాలేదు. ఆమె ఎవరో గాదు. ఉదయం మేం చూసిన పెళ్ళికూతురు 'హేమ !' గబుక్కున లేచి ఆమె లోపలికి నా కన్ను పడకుండా వెళ్ళిపోయింది. నా మనస్సు వికలమయిపోయింది ! వెనుదిరిగి విసురుగా వచ్చేస్తుంటే రామం గబగబా బయటకు వచ్చాడు. నా కాళ్ళ మీదబడ్డాడు. నేను అపుడు వళ్ళు తెలియని కోపంలో ఉన్నాను. నమిలిమింగేద్దామనిపించింది. కోపంగా చూశాను. కాని అతని చూపులో కన్నీరు చూశాను. "మే మిద్దరం ప్రేమించుకున్నాం. మన్నించవూ" అన్నాడు దీనంగా. నా మనసు కరిగిపోయింది. శాంతించాను. నా మనసు ఒరిగిపోయింది. సావధానంగా ఆలోచించాను. మనసు మార్చుకున్నాను. నవ్వుతూ "ముందుగా ఈ విషయం నాతో ఎందుకో చెప్పలేదు ?" అని అడిగాను. తరువాత వున్న విషయమంతా చెప్పుకొచ్చి అన్నాడు. "యెలా చెప్పేది నీతో, మీ నాన్నగారు. మీరందరూ బయలుదేరుతున్న సమయంలో నాకు తెలిసింది నువ్వొచ్చావని. నిన్ను కలుసుకుందామని వచ్చాను. నువ్వేమో యీ విషయం చెప్పావు. అంతవరకూ వాళ్ళింటివరకూ వచ్చానే గాని, లోపలికందుకనే అడుగుపెట్టలేకపోయాను. అది సమయంగాదు నీకు చెప్పటానికి అని ఊరుకున్నాను" అని అన్నాడు.

"తర్వాత నేనూ, రామం కలిసి వాళ్ళింటి కెళ్ళాం !"

"ఎవరింటికి ?" అంది తను.

"హేమా వాళ్ళింటికి. వాళ్ళనాన్నగారితో విషయం అంతా చెప్పి, 'మా అమ్మాయిని నాడి కిస్తాను' అని మాట అనిపించుకుని మరీ బయటకొచ్చేసరికి రాత్రి పదకొండయిపోయింది. తర్వాత నా మనస్సు శూన్యమయిపోయింది. యింటికి వచ్చాను. నువ్వు కనిపించావు. నీలాంటి సుగుణాలు గల్గినది నాకు లభించదనుకున్నాను ! మళ్ళీ నా మనసు చిగురించింది. ఆశతో నిన్ననుసరించాను. అడిగాను. సిగ్గుతో పారిపోయావు" అని దగ్గరికి తీసుకుని, "యిప్పు డెక్కడికి పారిపోతావు. ఆరోజు పారిపోయినా, యీరోజు పారిపోవు" అన్నారు జడ కిందకులాగి.

* * *

గబుక్కున మెలకువ వచ్చింది విశాలకి. నిజంగా తన జడ ఆయన చేతిలో ఉంది. "ఏమిటండిది, ఎవరైనా చూస్తారు ?" అంది జడ లాక్కుని.

"దిగు. దిగు. రైలులో నిద్రేమిటి ? వచ్చేసింది మీ వూరు" అన్నాడు.

విశాలాక్షి దిగింది కళ్ళు నులుముకుంటూ. కలమత్తు ఆమెను నిద్రిస్తుంటే ఒడిలోవున్న పాప కూడా నవ్వాడు. ★

## ప్రశ్న

న్యాయమూర్తి-ఇక నిన్ను ఉరిదీస్తారు. నీ చివరి కోరిక ఏమిటి?

ముద్దాయి-దయచేసిమీరు నాస్థానం ఆక్రమించాలి.

కోయిల్‌కర్ బన్సీలాల్
(నిజామాబాదు)